బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న హరీశ్‌రావు

రాములోరి రథోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

గజ్వేల్, ఏప్రిల్ 25: గజ్వేల్‌లోని సీతారాముల, ఉమామహేశ్వరుల బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం నిర్వహించిన రథోత్సవంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రాములోరి రథోత్సవాన్ని అంగడిపేట హనుమాన్ దేవాలయం మీదుగా పట్టణంలోని పలు వీధుల గుండా ఉరేగించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడేం కృష్ణారెడ్డి, నర్సింగరావు, సురేశ్, రమేశ్, బాలకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సేవలు అందించాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

ఎమ్మెల్యే హరీశ్‌రావును కలిసి మొక్కను అందిస్తున్న డీటీవో క్రిస్టోఫర్

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 25: ఇటీవల జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన క్రిస్టోఫర్ సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును కలిసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. వాహన దారులకు పారదర్శకంగా సేవలు అందించాలని క్రిస్టోఫర్‌కు సూచించారు.

మాజీ జడ్పీటీసీకి పరామర్శ

మల్లేశంను పరామర్శిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

గజ్వేల్, ఏప్రిల్ 25: మాజీ జడ్పీటీసీ పంగ మల్లేశంకు కొద్దిరోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో ఎమ్మెల్యే హరీశ్‌రావు శుక్రవారం గజ్వేల్‌లోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాదాసు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు గౌడ సంఘం ఆహ్వానం

కవితకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న గౌడ సంఘం నాయకులు

గజ్వేల్, ఏప్రిల్ 25: గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్‌లో జరిగే రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలకు ఎమ్మెల్సీ కవితను ఆహ్వానించారు. హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో శుక్రవారం గౌడ సంఘం నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు చెప్యాల రాజేశ్వర్‌రావు, సతీష్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాల్లో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే

ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిని సన్మానించిన ముదిరాజ్ సంఘం నాయకులు

తొగుట, ఏప్రిల్ 25: పెద్దమ్మ తల్లి మమ్మల్ని సల్లంగా చూడాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అమ్మవారిని వేడుకున్నారు. మండలంలోని గుడికందులలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ హరికృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు మల్లయ్య, రమేశ్ గౌడ్, కనకయ్య, ఎల్లం, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా తరలివస్తాం

సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, ఏప్రిల్ 25 : ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి రానున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్, గూడూరు బాలరాజు అన్నారు. పోతిరెడ్డిపల్లిలో గ్రామశాఖ అధ్యక్షుడు గర్నెపల్లి చంద్రం అధ్యక్షతన శుక్రవారం రజతోత్సవ సభ సన్నాహక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు తయారవుతున్నారని, సభ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలిపారు. కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవనం సాగించినట్లు తెలిపారు. సభకు తరలివెళ్లేందుకు తనవంతుగా పర్వతాలుయాద రూ. 10వేలు, గూడూరు బాలరాజు రూ. 5వేలు, గర్నెపల్లి చంద్రం రూ.10వేలు, కత్తుల కృష్ణవేణి శ్రీనివాస్‌రెడ్డి రూ.10వేలు, మేడబోయిన కుమార్ రూ.5వేలు విరాళంగా ప్రకటించారు. సమావేశంలో నాయకులు మేడబోయిన కనకయ్య, మారెపల్లి లక్ష్మయ్య, బోకూరి బాల్‌రెడ్డి, పోరెడ్డి నవీన్, గూడెల్లి బాల్‌రెడ్డి, రవి, ఎండీ రెహమాన్, శ్రీనివాస్, నరేశ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి పాల్గొన్నారు.

రైతులకు సౌకర్యాలు కల్పించాలి: ఎమ్మెల్సీ

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న యాదవరెడ్డి

గజ్వేల్, ఏప్రిల్ 25: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బంగ్లా వెంకటాపూర్, సింగాటం, కొల్గూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలు కురిస్తే ఇబ్బందులు ఎదురుకాకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యాన్ని త్వరగా కాంటా వేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ గొడుగు జ్యోతిస్వామి, మాజీ సర్పంచ్‌లు బాపురెడ్డి, నాయకులు శివారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో ఐపీఎస్ అధికారి పూజలు

రూపేశ్ కుటుంబ సభ్యులకు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న వేద పండితులు

చేర్యాల, ఏప్రిల్ 25 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయాన్ని ఐపీఎస్ అధికారి రూపేశ్ కుటుంబ సభ్యులతో శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ వర్గాలు స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, పట్నం వేసి బోనం చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. పూజల అనంతరం స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందించారు. కార్యక్రమంలో చేర్యాల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

ఉగ్రదాడి పిరికిపందల చర్య

సిద్దిపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కొమురవెల్లి: కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తూ..

గజ్వేల్: నివాళులర్పిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

సిద్దిపేట, ఏప్రిల్ 25: జమ్ముకశ్మీర్‌లోని పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అమానుషం అని, ఇది పిరికిపందల చర్య అని బీఆర్ఎస్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, పాల సాయిరాం అన్నారు. ఉగ్రదాడిని నిరసిస్తూ శుక్రవారం రాత్రి సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో కౌన్సిలర్లు బ్రహ్మం, రవీందర్, లక్ష్మణ్, నాగరాజురెడ్డి, మోహన్‌లాల్, రాజు, శ్రీహరి, ఇర్షాద్ హుస్సేన్, ఎల్లారెడ్డి, బాబు జాని, వినోద్ మెదాని, నరేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ

కొమురవెల్లి, ఏప్రిల్ 25: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటలకుపై ఉగ్రదాడిని నిరసిస్తూ మృతులకు సంతాపంగా గురువారం రాత్రి కొమురవెల్లి మండల కేంద్రంలో పోలీస్ బొమ్మ చౌరస్తా వద్ద బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ తీశారు.

బస్వాపూర్‌లో నివాళులు

కోహెడ, ఏప్రిల్ 25: కోహెడ మండలం బస్వాపూర్‌లో గురువారం రాత్రి స్థానిక నాయకులు, యువకులు, గ్రామస్తులు పహాల్గాం మృతులకు నివాళులర్పించారు. ముష్కరులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు.

ఉగ్రవాదులను మట్టుబెట్టాలి

గజ్వేల్, ఏప్రిల్ 25: పహేల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదుల దాడికి నిరసనగా గజ్వేల్ పట్టణంలో తంజీముల్ మసీద్ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ముస్లింలు శుక్రవారం నిరసన తెలిపారు. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. ఇలాంటి సంఘటనలకు పాల్పడిన వారిని ఉపేక్షించవద్దని, పాకిస్థాన్‌కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు మతిన్, యూసూఫ్, హఫీఫిజ్, అక్తరుల్లా, రియాజ్, సమీర్, వజీర్‌ఖాన్, అక్బర్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 25: ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయినవారి ఆత్మకు శాంతి కలగాలని మసీద్ ఉన్ నసీర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు నసీరొద్దీన్ అన్నారు. పహల్గామ్‌లో ఉగ్రదాడిని ఖండిస్తూ సిద్దిపేట నసీర్‌నగర్ మసీద్‌లో శుక్రవారం మౌనం పాటించారు. కార్యక్రమంలో ఫారూక్ హుస్సేన్, తస్లీమ్, సాజిత్, జుబేర్, ఎజాస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో కొవ్వొత్తుల ర్యాలీ

గజ్వేల్, ఏప్రిల్ 25: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా శుక్రవారం రాత్రి గజ్వేల్‌లో టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ తీశారు. ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ సంఘం నాయకులు రామచంద్రం, నరేందర్, ఎల్లయ్య, శ్రీనివాస్, రాజులు, రాజయ్య, నాగరాజు, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

కోహెడ: నివాళులర్పిస్తున్న యువకులు, నాయకులు

గజ్వేల్: నల్లా బ్యాడ్జీలతో ముస్లింల నిరసన



సిద్దిపేట టౌన్: మౌనం పాటిస్తున్న ముస్లింలు

స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దివ్యాంగులు

చేర్యాల, ఏప్రిల్ 25 దివ్యాంగుల సామూహిక భవనం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి శుక్రవారం పట్టణంలో దివ్యాంగుల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో పింఛన్ పొందే దివ్యాంగులు 1800 మంది ఉన్నారని, మరో 600 మంది పింఛన్ పొందనివారు ఉన్నట్లు తెలిపారు. ప్రతినెలా సమస్యలపై వీరితో సమావేశం నిర్వహించుకునేందుకు భవనం లేకపోవడంతో ఖాళీ ప్రదేశాల్లో కూర్చోలేక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో మల్లయ్య, మల్లేశం, అనిల్, గణేశ్, నర్సింహులు, ఆండాలు, యాదగిరి, మల్లేశం, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న హుస్నాబాద్ నాయకులు

పాదయాత్రలో హరీశ్‌రావుతో బత్తుల జగ్జీవన్‌రామ్ తదితరులు

హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 25: చలో ఎల్కతుర్తి బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సిద్దిపేట నుంచి చేపట్టిన పాదయాత్రలో హుస్నాబాద్‌కు చెందిన పలువురు నాయకులు సైతం పాల్గొంటున్నారు. హుస్నాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు వాల నవీన్‌రావు, హరీశ్ అన్న సైన్యం బత్తుల జగ్జీవన్‌రామ్, సిరిసిల్ల సతీశ్ తదితరులు శుక్రవారం చేపట్టిన పాదయాత్రకు హాజరయ్యారు. పాదయాత్రకు ప్రజలు అఖండ స్వాగతం పలుకుతున్నారని బీఆర్ఎస్ నాయకుడు బత్తులజగ్జీవన్‌రామ్ తెలిపారు. పాదయాత్ర ఉత్సాహంగా సాగుతున్నదని ఆదివారం వరకు ఎల్కతుర్తికి పాదయాత్ర చేరుతుందని వివరించారు.

భూభారతితో భూసమస్యల పరిష్కారం

- కలెక్టర్ మనుచౌదరి

మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 25: జిల్లా స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు.శుక్రవారం ధూళిమిట్ట మండల కేంద్రంలోని రైతువేదిక, మద్దూరు మండల కేంద్రంలోని తాజ్ ఫంక్షన్ హాల్‌లో భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సాదాబైనామాలో తెల్ల కాగితం మీద భూవిక్రయాలు జరిగిన వాటి గురించి భూభారతిలో కొత్త చట్టం తీసుకొచ్చారని, రెవెన్యూ రికార్డులో ఒకరి పేరు మీద ఇంకొకరి పేరు రావడం, వారసత్వపరమైన వాటికి ఈ చట్టంలో వెసులుబాటుతో పాటు డాక్యుమెంట్ వెరిపై, ఫీల్డ్ ఎంక్వైరీ చేసి ఇరువర్గాలను పిలిపించి ఇద్దరి డాక్యుమెంట్ పరిశీలించి పరిష్కరించే అవకాశం కల్పించినట్లు తెలిపారు. భూ విషయాల పరిష్కారం ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో జరుగుతాయన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హబీబ్, ఆర్డీవో రామ్మూర్తి, ఏఎంసీ వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డి, తహసీల్దార్లు మధుసూదన్, రహీం, ఎంపీడీవో రామ్మోహన్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భూభారతి సద్వినియోగం చేసుకోవాలి

చేర్యాల, ఏప్రిల్ 25: భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని ఆర్డీవో చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం చేర్యాల పట్టణంలోని రైతు వేదికలో భూభారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సదస్సులో ఏఎంసీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత, పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణాగౌడ్, తహసీల్దార్ సమీర్‌హైమద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడేదిలేదు

చేర్యాల, ఏప్రిల్ 25 : బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు భయపడేది లేదని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గదరాజు చందు అన్నారు. శుక్రవారం ఆయన చేర్యాలలో విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు చేశారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తనపై అక్రమ కేసులు పెట్టించారన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తనను ఆ కేసు నుంచి బయటకు తీసుకువచ్చారని, ఆయనకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే రెట్టింపు స్థాయిలో తాము వ్యాఖ్యలు చేస్తామని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మళ్లీ అరాచకపు పాలన కొనసాగిస్తున్నాడని, అక్రమ కేసులు పెట్టించాడని, బీఆర్ఎస్ కార్యకర్తల చెమటతో గెలిచి ఊసరవెల్లి వలే పార్టీ మారి ఇప్పుడు బీఆర్ఎస్‌పై అక్రమంగా కేసులు పెట్టించి తన నిజస్వరూపం చూపిస్తున్నాడని విమర్శించారు.

ఘనంగా ఈసీసీఈ డే

మాట్లాడుతున్న ఉమాదేవి

కొమురవెల్లి, ఏప్రిల్ 25: మండలంలోని కిష్టంపేట 2వ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం (ఈసీసీఈ డే) పూర్వ బాల్య దశ సంరక్షణ విద్య దినోత్సవ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన తల్లిదండ్రులకు చిన్నారుల ప్రతిభ గురించి వివరించడంతో పాటు వారికి అసైన్‌మెంట్ కార్డులు అందజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమాదేవి మాట్లాడుతూ.. పిల్లలకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య, పిల్లల సమగ్రాభివృద్ధి, సంరక్షణ అందరికీ సాధ్యమైనంత తొందరగా అందించమే ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీ మానస, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, అరుణ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఆముదాల మల్లారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దివ్యాంగులు

చేర్యాల, ఏప్రిల్ 25: కాంగ్రెస్ దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. చేర్యాలను చెందిన పలువురు దివ్యాంగులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరుతూ శుక్రవారం సీపీఎం కార్యాలయంలో జిల్లా కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. మల్లారెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగులకు అంత్యోదయ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసంలో 5శాతం ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. 16 నెలల్లో రాష్ట్రంలో 1,98,426 మంది ఆసరా పెన్షన్ రద్దు చేశారని, ఇందులో 24,378 మంది దివ్యాంగులు ఉన్నారని, రద్దుచేసిన పెన్షన్లు వెంటనే పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వెంకట్‌మావో, మండల కార్యదర్శి అరుణ్‌కుమార్, మల్లేశం, నర్సింహులు, బ్రహ్మయ్య, వికలాంగులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు మాజీ ఎంపీపీ విరాళం

పల్లాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కృష్ణారెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 25: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మాజీ ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి శుక్రవారం రూ. 1.05 లక్షల విరాళాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి అందజేశారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ తలపెట్టిన మహాసభకు గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

బీఆర్ఎస్ నేతకు పరామర్శ

జగదేవ్‌పూర్, ఏప్రిల్ 25: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్‌ను శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి పడి కాలు విరగడంతో శ్రీనివాస్‌గౌడ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఇంద్రసేనారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాదవరెడ్డి, కవిత, కిరణ్, దుర్గయ్య, కనకయ్య, మహేశ్, గణేశ్, భాస్కర్, బషీర్ ఉన్నారు.

కళాశాల కోసం స్థల పరిశీలన

బెజ్జంకి, ఏప్రిల్ 25: మండలంలోని గాగిల్లాపూర్ శివారులో అగ్రికల్చర్ కళాశాల నిర్మాణం కోసం స్థలాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సోషల్‌వెల్ఫేర్ కార్యదర్శి అల్లు వర్షిణి, కలెక్టర్ మనుచౌదరి శుక్రవారం పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాల నిర్మాణం కోసం రూ.40 కోట్లు మంజూరయ్యయని తెలిపారు. కళాశాల సుమారుగా రూ.100 కోట్ల నిధులతో రాష్ట్రంలోనే అత్యాధునిక హంగులతో నిర్మిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి వర్షిణి తెలిపారు. కళాశాల నిర్మాణం కోసం 105 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించినట్లు తెలిపారు. వారి వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్, నాయకులు ఉన్నారు.

స్టీల్ బ్యాంకులను వినియోగించాలి

సిద్దిపేట కమాన్, ఏప్రిల్ 25: ప్రజలు ప్లాస్టిక్ పేపర్లు, గ్లాసులు వినియోగించకుండా వార్డుల్లోని స్టీల్ బ్యాంకులను సద్వినియోగం చేసుకునేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్ సూచించారు. శుక్రవారం టౌన్ హాల్‌లో నిర్వహించిన సిద్దిపేట పట్టణ మహిళ సమాఖ్య సమావేశంలో కమిషనర్ పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్‌కు బదులుగా ఎకో ప్లాస్టిక్ కవర్లను వాడేలా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డీఎంసీ హన్మంత్‌రెడ్డి, సీవోలు, ఆర్పీలు, ఓబీలు పాల్గొన్నారు.

దోమలను నివారించాలి

గజ్వేల్/జగదేవ్‌పూర్, ఏప్రిల్ 25: ఇంటి పరిసర ప్రాంతాల్లో దోమలను నివారించాలని, అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బల్వీర్‌సింగ్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్, జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు సత్యప్రకాశ్, హెల్త్ అసిస్టెంట్ వాసుదేవ్, నాగరాజు, జయస్వరూప, జితేందర్‌రెడ్డి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఎస్సైగా నాగరాణి

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 25 : సిద్దిపేట మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సైగా సూరగోని నాగరాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.మెదక్ సీసీఎస్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నాగరాణి బదిలీపై సిద్దిపేట మహిళా పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. షీటీమ్ సీఐ దుర్గను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలను అందిస్తానని ఎస్సై నాగరాణి తెలిపారు.

బాడీ ఫ్రీజర్ అందజేత

బాడీ ఫ్రీజర్‌ను అందజేస్తున్న శంకరయ్య

కోహెడ, ఏప్రిల్ 25: కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన చక్రం శంకరయ్య గ్రామస్తుల సౌకర్యార్థం శుక్రవారం గ్రామపంచాయతీకి స్వంత డబ్బులతో బాడీ ఫ్రీజర్‌ను విరాళంగా అందజేశారు. తల్లిదండ్రులు బాలవ్వ, మల్లయ్య, సోదరుడు లక్ష్మణ్ జ్ఞాపకార్థం అందజేసినట్లు శంకరయ్య తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కర్ర రవీందర్, గాజె శ్రీధర్, నాయకులు కొంపెల్లి శశిధర్, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటినుంచి శత చండీయాగం

చేర్యాల, ఏప్రిల్ 25: లోక కల్యాణార్థం మండలంలోని ఆకునూరు గ్రామ శివాలయంలో నేటినుంచి ఈనెల 30 వరకు శ్రీరుద్రసహిత శత చండీయాగం నిర్వహిస్తున్నట్లు చేర్యాల జాక్ చైర్మన్ చక్రధరి శుక్రవారం తెలిపారు.

హాస్టల్‌లో వసతులు కల్పించాలి

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 25 : హాస్టల్‌లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కలెక్టర్ ఎం.మనుచౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ధూళిమిట్టలో భూ భారతి అవగాహన సదస్సుకు వచ్చిన కలెక్టర్‌కు స్థానికులు కొంత కాలంగా ఎ